# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 294 పేజీలు - 6 శనివారం 14 సెప్టెంబర్ 2024



## విలేకరులు కావలెను

తొలి అక్షరం తెలుగు దిన పత్రిక

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.




## నిబంధనలు లేకుండా తక్షణ సాయం నిధులు

- వరదల వల్ల తీవ్ర నష్టం సంభవించినట్లు వెల్లడి
- తెలంగాణ వరదనష్టపై కేంద్ర బృందంతో చర్చలు
- ఇటీవలి వరద నష్టపై శాశ్వత పరిష్కారానికి వినతి
- సచివాలయంలో కేంద్ర బృందంతో సిఎం రేవంత్ చర్చలు

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 13:**తెలంగాణలో వరదల నివారణకు శాశ్వత చర్యలు తీసుకోవాలని కేంద్ర బృందాన్ని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. రాష్ట్రంలో వరద నష్టం అంచనాపై సచివాలయంలో కేంద్ర బృందంతో ఆయన సమావేశమయ్యారు. వరదల నివారణకు శాశ్వత నిధి ఏర్పాటు చేయాలన్నారు. శాశ్వత పరిష్కారానికి కార్యాచరణ ఉండాలన్నారు. రాష్ట్రంలో జరిగిన వరద నష్టాన్ని కేంద్ర బృందం దృష్టికి తీసుకెళ్లారు. నిబంధనలు లేకుండా తక్షణ సాయం నిధుల విడుదలకు విజ్ఞప్తి చేశారు. మున్నేరు వాగుకు రిటైనింగ్ వాల్ నిర్మిస్తే వరద సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. తెలంగాణలో వరదల వల్ల తీవ్ర నష్టం సంభవించిన దృష్ట్యా ఎలాంటి నిబంధనలు లేకుండా తక్షణ సాయం విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర బృందాన్ని కోరారు. రాష్ట్రంలో వరద నష్టాన్ని అంచనా వేసేందుకు వచ్చిన కేంద్ర బృందంతో ఆయన సచివాలయంలో శుక్రవారం భేటీ అయ్యారు. వరదల నివారణకు శాశ్వత చర్యలు తీసుకోవాలని కోరారు. వరదల నివారణకు శాశ్వత నిధి ఏర్పాటు చేయాలన్నారు. శాశ్వత పరిష్కారానికి కార్యాచరణ ఉండాలని.. వరద నష్టాన్ని కేంద్ర బృందం దృష్టికి తీసుకెళ్లారు. మున్నేరు వాగుకు రిటైనింగ్ వాల్ నిర్మిస్తే వరద సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని చెప్పారు. కాగా, రాష్ట్రంలో ఇటీవల కురిసిన వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు..జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ సలహాదారు కల్నల్ కేపీ సింగ్ నేతృత్వంలోని ఆరుగురు సభ్యుల బృందం ఖమ్మం జిల్లాలో పర్యటించింది. ఖమ్మం నగరంతో పాటు వరద ప్రభావిత ప్రాంతాల్లో రెండు

వివరాలు 2లో



## తెలుగు ప్రజలకు ప్రధాని చవితి కానుక

- 16న రెండు కొత్త వందే భారత్ రైళ్లకు జెండా
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 13:**తెలుగు ప్రజలకు ప్రధాని మోడీ వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భ ంగా కానుక అందించారు. 16న ప్రధాని మోడీ తెలుగు రాష్ట్రాల్లో 2 కొత్త వందే భారత్ రైళ్లను ప్రారంభించనున్నారు.నాగ్పూర్ – హైదరాబాద్, దుర్గ్ – విశాఖపట్టణం మధ్య రెండు వందే భారత్ రైళ్లు పరుగులు పెట్టనున్నాయి. ఢిల్లీ తర్వాత హైదరాబాద్ నుంచే అత్యధికంగా వందేభారత్ రైళ్ల అనుసంధానత కలిగిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

## తెలంగాణలో శాంతిభద్రతలు కరువు

- ఉద్యమంలోనూ ఇంతటి నిర్బంధం ఎదుర్కోలే
- మీడియాతో బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు



**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 13:** పదేళ్లపాటు శాంతి భద్రతల సమస్య రాకుండా బీఆర్ఎస్ పాలన సాగిందని.. కానీ ఇప్పుడా పరిస్థితి లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ రావుఅన్నారు. తెలంగ్గాణ ఉద్యమ సమయంలో కూడా ఇంతటి నిర్బంధం ఎదుర్కోలేదని అన్నారు. హైదరాబాద్‌లోని నివాసంలో శుక్రవారం మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం వెనక్కి వెళ్తోందని.. శాంతిభద్రతలు క్షీణిస్తుండటంపై పెట్టుబడిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. లా అండ్ ఆర్డర్ అదుపుతప్పడానికి సీఎం రేవంత్ రెడ్డి కారణమని విమర్శలు గుప్పించారు. 'శాంతి భద్రతలు అదుపు తప్పడానికి చేసిందంతా చేసి భాగ్యనగరం బ్రాండ్ ఇమేజ్ గురించి రేవంత్ రెడ్డి మాట్లాడటం సిగ్గుచేటు. ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి బందోబస్తు ఇచ్చి దాడులు

వివరాలు 2లో



## హైడ్రాపై ప్రభుత్వానికి హైకోర్టు కీలక ఆదేశాలు


**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 13:**

సంచలనం సృష్టిస్తున్న 'హైడ్రా'పై హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. హైడ్రా(జీవో 99) రద్దు చేయాలంటూ దాఖలైన పిటిషన్పై విచారణ చేపట్టిన న్యాయస్థానం, కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. జిహెచ్ఎంసి యాక్ట్లు కాదని, హైడ్రాకు అధికారాల బదిలీ ఎలా చేస్తారని పిటిషనర్ ప్రశ్నించారు. కాగా హైదరాబాద్ లోని చెరువుల ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్లో ఆక్రమణలను హైడ్రా కూల్చివేస్తోంది.



## జైలు నుండి విడుదలైన కేజ్రీవాల్

**తొలి అక్షరం/ఢిలీ: సెప్టెంబర్ 13:** ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ తిహాడ్ జైలు నుంచి విడుదలయ్యారు. ఢిల్లీ మద్యం విధానం కేసులో మనీలాం డరింగ్ ఆరోపణలతో అరెస్టయిన ఆయనకు శుక్రవారం సుప్రీం బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. విడుదలకు అవసరమైన ప్రక్రియ పూర్తి కావడంతో బెయిలు మంజూరైన కొన్ని గంటల వ్యవధిలోనే ఆయన జైలు నుంచి బయటకు వచ్చారు. ఆప్ శ్రేణులు, కేజ్రీవాల్ అభిమానులు జైలు వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకొని ఆయనకు స్వాగతం పలి కారు. వర్షం కురుస్తుండగా.. తనకు స్వాగతం పలికేందుకు వచ్చిన వారందరికీ కేజ్రీవాల్ అభివాదం చేస్తూ కనిపించారు.



## స్వగృహానికి సీతారాం ఏచూరి భౌతికకాయాం.. పలువురు నివాళి

**తొలి అక్షరం/ఢిలీ: సెప్టెంబర్ 13:** కామ్రేడ్ సీతారాం ఏచూరి భౌతికకాయాన్ని జవహర్లాల్ నెహ్రూ యూనివర్సిటీ నుంచి ఆయన స్వగృ హానికి తరలించారు. అక్కడ ఆయన సహచరులు నివాళులు అర్పించారు. పొలిట్ బ్యూరో సభ్యులు బృందా కారత్, ఎంఎ బేబీ, కామ్రేడ్ అశోక్ ధావలే, కామ్రేడ్ సీతారాం ఏచూరి భౌతికకాయాన్ని ఆయన ఇంటికి తరలిం చి అక్కడ ఆయన సహచరులు నివాళులు అర్పించారు.పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ బృందా కారత్, కామ్రేడ్ ఎంఎ బేబీ, కామ్రేడ్ అశోక్ ధావ లే, ఎ.విజయరాఘవన్, రాజ్యసభ ఎంపీ వి. శివదాసన్, ఆల్ ఇండియా డెమోక్రటిక్ ఉమెన్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మరియం ధావలే, ఎస్ ఎఫ్ఐ జాతీయ నాయకులు, అనేక మంది సహచరులు నివాళులర్పించారు.

## రానున్న 24 గంటల్లో బంగాళాఖాతంలో మరో అల్పపీడనం..

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 13:** రానున్న 24 గంటల్లో బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడబోతున్నట్లు అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఆగ్నేయ బంగ్లాదేశ్ పరిసర ప్రాంతాలపై ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది.దీని ప్రభావంతోనే కోస్తా బంగ్లాదేశ్, ఉత్తర బంగాళాఖాతం పరిసర ప్రాంతాలపై అల్పపీడనం ఏర్పడే అవకాశముంది. ఆ తరువాత 48 గంటల్లో పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ వాయుగుండంగా అల్పపీడనం బలపడుతుంది. పశ్చిమ బెంగాల్, వాయువ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే అవకాశముంది. దీని ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో మోస్తారు నుంచి తేలికపాటి వర్షాలు కొన్ని చోట్ల కురిసే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. కోస్తాలో పలుచోట్ల తేలికపాటి వర్షాలు కురుస్తాయని.. మిగతా ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు పడతాయని వాతావరణ శాఖ తెలిపింది.




## జిఎస్టీ గురించి అడిగతే బెదిరింపులా?



- తమిళనాడు రెస్టారెంట్ యజమాని క్షమాపణలు
- నిర్మలా సీతారామన్ తీరుపై మండిపడ్డ ఖర్గే


**తొలి అక్షరం/ఢిలీ: సెప్టెంబర్ 13:** ఆహార పదార్థాలపై జీఎస్టీ విషయంలో తమిళనాడుకు చెందిన 'శ్రీ అన్నపూర్ణ రెస్టారెంట్' యజమాని శ్రీనివాసన్ ఇటీవల ఆందోళన వ్యక్తం చేశారు. పెరుగుతున్న జీఎస్టీ గురించి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను ప్రశ్నించారు. రెస్టారెంట్లు ఎదుర్కొంటున్న సవాళ్లను తెలియజేశారు. అనంతరం

వివరాలు 2లో

## రెడ్డి ల్యాబ్స్ రూ. 5 కోట్లు, బాలకృష్ణ రూ.50 లక్షల విరాళం...

**- తెలంగాణ వరద బాదితుల కోసం ఇస్తున్నట్లు ప్రకటన**

**- తేజస్విని అభినందించిన రేవంత్**



**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 13:** వరద బాధితుల సహాయార్థం తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి హీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ 50లక్షల రూ.ల విరాళం అందించారు. బాలకృష్ణ తరపున వారి కూతురు తేజస్విని సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసి విరాళం చెక్కు ను అందజేశారు. సహాయ కార్యక్రమాల్లో ప్రభుత్వానికి అండగా నిలిచి విరాళం అందించిన వారిని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభినందించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, క్రీడల సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.5కోట్లు విరాళంగా అందించారు డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీ. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి చెక్ ను డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ వి. నారాయణరెడ్డి అందజేశారు.

## కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు కేసీఆర్ సమాధానం చెప్పాలి: అరెకపూడి గాంధీ



**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 13:** తనను ఆంధ్రోడన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలకు కేసీఆర్ సమాధానం చెప్పాలని ఎమ్మెల్యే అరెకపూడి డిమాండ్ చేశారు. కౌశిక్ రెడ్డి బతకడానికి హైదరాబాద్ కు వచ్చినట్టే తాను కూడా హైదరాబాద్‌కు వచ్చానని ఆయన చెప్పారు. ఎంతో మందిని చీటింగ్ చేసిన కౌశిక్ రెడ్డితో తనకు పోలికేంటని ఎద్దేవా చేశారు. తనను బీఆర్ఎస్‌లో చేర్పించింది హరీశ్ రావు అని చెప్పారు. తాను బీఆర్ఎస్‌లోనే ఉన్నానని తెలిపారు. తాను బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని అసెంబ్లీ స్పీకర్ కూడా ప్రకటించారని చెప్పారు.

## స్కూళ్లకు వరుస సెలవులు

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 13:** తెలంగాణ విద్యార్థులకు విద్యాశాఖ గుడ్ న్యూస్ చెప్పింది. శనివారం నుంచి స్కూళ్లకు వరుసగా సెలవులను ప్రకటించింది. కొన్ని రాష్ట్రాల్లో 4 రోజులు సెలవు ఉంటే.. మరికొన్ని రాష్ట్రాల్లో 5 రోజులు ఉన్నాయి. ఇక మన తెలుగు రాష్ట్రాల్లో మాత్రం విద్యార్థులకు వరుసగా మూడు రోజులు సెలవులు వస్తున్నాయి. సెప్టెంబర్ నెల 14వ తేదీ రెండో శనివారం కావడం వల్ల స్కూళ్లకు సెలవు. ఇక 15వ తేదీ ఆదివారం కావడం వల్ల వరుసగా 2 రోజులు సెలవులు. అలాగే.. 16న మిలాద్ ఉన్ నబీ కాబట్టి.. ఆ రోజు సెలవు ఉంటుందనీ, 17న వినాయక నిమజ్జనోత్సవం కారణంగా ఆ రోజు కూడా సెలవు ఉండటం వల్ల వరుసగా 4 రోజులు సెలవులు వస్తాయని విద్యార్థులు భావించారు. అయితే.. తెలంగాణ ప్రభుత్వం ఒక సెలవును రద్దు చేసింది. ఈనెల 14, 15 వ తేదీల్లో సెలవులు అలాగే ఉన్నాయి. కానీ, 16న మిలాద్ ఉన్ నబీ పండుగ తేదీ మారింది. ఈ పండుగను 16న కాకుండా 17న జరుపుకోనున్నారు. దాంతో ప్రభుత్వం కూడా 16వ తేదీన సెలవును రద్దు చేసి.. 17వ తేదీన ఇస్తున్నట్లు ప్రకటించింది. విషయం ఏంటంటే నెలవంక 16న కనిపించినట్లయితే అదే రోజు సెలవు ఉండనుంది. దీంతో వరుసగా 4 రోజులు సెలవులు ఉండనున్నాయి.

## టీచర్లకు హెల్త్ కార్డులు అందచేస్తాం: దామోదర

**తొలి అక్షరం/సంగారెడ్డి,సెప్టెంబర్13:** విద్యా, వైద్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. సమాజ నిర్మాణం బాధ్యత ఉపాధ్యాయుల పైనే ఉందని దామోదర్ రాజనర్సింహ అన్నారు. ఆందోలు నియోజకవర్గ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రధానోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అందోలు నియోజక వర్గం ఎడ్యుకేషనల్ హబ్ అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసింది. త్వరలో డీఎస్సీ ద్వారా 6,000 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామన్నారు. అలాగే ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులను అందజేస్తామని చెప్పారు. ఉద్యోగుల డీఏలు విడుదల చేయాలనే ఆలోచన సీఎం రేవంత్ రెడ్డికి ఉందన్నారు.

## నిబంధనలు లేకుండా తక్షణ సాయం నిధులు

(మొదటి పేజీ తరువాయి)

బృందాలుగా వీడి సభ్యులు పర్యటించి నష్టం అంచనా వేశారు. ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి, కాల్వొడ్డు, బొక్కలగడ్డ, ప్రకాష్ నగర్, మోతీ నగర్‌లోని రాజీవ్ గృహకల్పలో ఓ బృందం పర్యటించింది. అటు, రెండో బృందం నగరంలోని దానవాయి గూడెం, తల్లంపాడు - తెల్దారుపల్లి, ఖమ్మం రూరల్ మండలంలోని తనగంపాడు, ప్రకాష్ నగర్‌లో పర్యటించి వరద నష్టాన్ని అంచనా వేసింది. వరద కారణంగా కోతకు గురైన పొలాలు, ఇసుక మేటలు వేసిన పొలాలను కేంద్ర బృందం పరిశీలించింది. వరద నష్టంపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు.తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలకు దాదాపు రూ.5 వేల కోట్లకు పైగా నష్టం వాటిల్లినట్లు ప్రభుత్వం ప్రాథమిక అంచనా వేసింది. వరద ప్రభావిత ప్రాంతాల్లో రహదా రులు పూర్తిగా దెబ్బతినగా.. దాదాపు దీని నష్టం రూ.2 వేల కోట్లకుపైగానే ఉంటుందని అధికారులు తెలిపారు. వంతెనల ధ్వంసంతో మరో రూ.700 కోట్ల నష్టం జరిగిందని పేర్కొన్నారు. పంచాయతీ రోడ్లు, మిషన్ భగీరథ పైపులైన్ల పునరుద్ధరణకు దాదాపు రూ.200 కోట్లు అవసరం అవుతాయని అధికారులు లెక్కగడుతున్నారు. వరదల కారణంగా ట్రాన్స్‌కోకు భారీ నష్టం వాటిల్లిందని అన్నారు. అటు, విద్యుత్ స్తంభాలు, సబ్ స్టేషన్ల రిపేర్ల కోసం దాదాపు రూ.150 కోట్లకు పైగానే నిధులు అవసరం అవుతాయన్నారు. అటు, ఏపీ సీఎం చంద్రబాబుతోనూ కేంద్ర బృంద సభ్యులు గురువారం భేటీ అయ్యారు. ఎన్టీఆర్, కృష్ణా, బాపట్ల, గుంటూరు జిల్లాల్లో పర్యటించిన బృంద సభ్యులు వరద నష్టంపై అంచనా వేశారు. వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని సీఎం చంద్రబాబు కేంద్ర బృందాన్ని కోరారు. వరదల వల్ల ప్రాథమికంగా రూ.6,882 కోట్ల మేర నష్టం వాటిల్లిందని కేంద్రానికి ఇటీవల నివేదిక అందించారు. మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాంరెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి పాల్గొన్నారు.

# ట్యాంక్ బండ్‌పై నిమజ్జనం లేదు: సీపీ సీవీ ఆనంద్

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 13:** గణేష్ నిమర్జనం కోసం ఏర్పాట్లు పూర్తి చేశామని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ అన్నారు. మండపం నిర్వాహకులు పోలీసులకు సహకరిస్తున్నారని తెలిపారు.హైదరాబాద్ సిటీ పరిధిలో 15 వేలు, ఇతర జిల్లాల నుంచి మరో 3 వేల మంది సిబ్బంది పాల్గొంటున్నారని క్లారిటీ ఇచ్చారు. హై కోర్టు ఆదేశాల మేరకు ట్యాంక్ బండ్ పై నిమర్జం లేదని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ మార్గ్, నెక్లెస్ రోడ్డు లో నిమర్జనం ఏర్పాట్లు జరుగుతున్నాయని వెల్లడించారు. రాబోయే రోజుల్లో మరో 8 వేల మంది పోలీసు సిబ్బంది బందోబస్తులో పాల్గొంటున్నారని తెలిపారు. ఇదే సమయంలో మిలాద్ ఉన్ నబీ ప్రోగ్రామ్ ఉంది మత పెద్దలతో సమన్వయం చేస్తున్నామన్నారు. 17న పబ్లిక్ గార్డెన్ లో ప్రజా పాలన దినోత్సవం కార్యక్రమం, పెరేడ్ గ్రౌండ్లో మరో కార్యక్రమం ఉందని సీపీ ప్రకటించారు. నిమజ్జనకు వచ్చే భక్తులు పోలీసులకు సహరించి, నిబంధనలు అనుగుణంగా వ్యవహరించాలని కోరారు.**నిబంధనలు ఇవే..** గణేష్ విగ్రహానికి ఒక వాహనాన్ని మాత్రమే అనుమతిస్తారు.విగ్రహాన్ని



తీసుకెళ్లే వాహనంపై లౌడ్స్పీకర్లు అమర్చకూడదు.నిమజ్జనం రోజు వాహనాలపై DJతో కూడిన మ్యూజికల్ సిస్టమ్ను అనుమతించరు.రంగులు పిచికారీ చేయడానికి కాన్ఫెట్టీ గన్లను ఉపయోగించకూడదు.మద్యం మత్తులో ఉన్న వ్యక్తులు లేదా మరేదైనా మత్తు పదార్థాలను కలిగి ఉన్న వ్యక్తులను విగ్రహాన్ని తీసుకువెళ్లే వాహనంలోకి అనుమతించరు.రహదారిపై వెళ్లేటప్పుడు వాహనం ట్రాఫిక్ను ప్రభావితం చేయకూడదు.ట్రాఫిక్కు అంతరాయం కలిగించవద్దు.విగ్రహాన్ని తీసుకువెళ్లే వాహనం ఏదైనా ప్రార్థనా స్థలం దగ్గర లేదా ఇతర వాహనాలకు లేదా ట్రాఫిక్కు అంతరాయం కలిగించే రహదారిపై ఆగకూడదు.అప్పటి పరిస్థితిని బట్టి పోలీసు అధికారులు ఇచ్చే ఆదేశాలపై వాహనాల రాకపోకలు ఆధారపడి ఉంటాయి.ఊరేగింపులో ఎవరూ కర్రలు/కత్తులు, మారణాయుధాలు, మండే పదార్థాలు లేదా ఇతర ఆయుధాలను తీసుకెళ్లకూడదు.జెండాలు లేదా అలంకరణల కోసం ఉపయోగించే కర్రలు 2 అడుగుల పొడవు మించకూడదు. బాటసారులపై వెర్మిలియన్, కుంకుమ లేదా గులాల్ వేయవద్దు.ఊరేగింపులో ఎలాంటి రాజకీయ ప్రసంగాలు/ రెచ్చగొట్టే ప్రసంగాలు/ నినాదాలు లేదా రెచ్చగొట్టే సంకేతాలు లేదా బ్యానర్లు ఉపయోగించరాదు.ఏ వర్గం ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా ఇతర రెచ్చగొట్టే చర్యలకు పాల్పడకూడదు.ఊరేగింపు సమయంలో బాణసంచా కాల్చరాదు.పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు ఇచ్చే సూచనలను పాటించండి.ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో, 100కి డయల్ చేసి తెలియజేయండి.

## తెలంగాణలో శాంతిభద్రతలు కరువు

(మొదటి పేజీ తరువాయి)

చేయించింది ఎవరు ..? రేవంత్ రెడ్డి, డీజీపీలు కాదా ..? నిన్నటి దాడులు ఎందుకు ఆపలేదు. అది గాంధీ చేసిన దాడి కాదు రేవంత్ రెడ్డి చేసిన దాడి. మమ్మల్ని ఇవాళ హౌజ్ అరెస్ట్ చేశారు. నిన్న గాంధీని ఎందుకు హౌజ్ అరెస్టు చేయలేదు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఉందా. ఖమ్మంలో మా మీద దాడి చేస్తే పది రోజులైనా గుండాల మీద కేసులు పెట్టలేదు. నిన్న జరిగిన దాడికి కర్త,కర్మ, క్రియ అంతా రేవంత్ రెడ్డే. ఆయన డైరెక్షన్ లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి జరిగింది. ఎమ్జర్గ÷న్సీ కన్నా దారుణంగా రాష్ట్ర పరిస్థితులు తయారయ్యాయి.కోమటి రెడ్డి వెంకటరెడ్డి రెచ్చగొట్టే విధంగా మాట్లాడారు. బీఆర్ఎస్ కార్యకర్తలను కొట్టాలని చెప్పడం దారుణం. ఫిరాయింపులపై ఢిల్లీలో ఒక మాట గల్లీలో ఒక మాట మాట్లాడుతున్నాడు. ఎన్నిక లేకున్నా పీఏసీ చైర్మన్ ను నియమించి ఎన్నిక జరిగిందని రేవంత్ రెడ్డి చెప్పడం దుర్మార్గం. డీజీపీ పదవి చాలా ఉన్నతమైంది. రాజ్యాంగ హక్కులను ఉల్లంఘించి పార్టీ ఫిరాయింపులు జరిగాయి. పీఏసీ చైర్మన్ నియామకం కూడా అలాగే జరిగింది. మీరు మాపై విసిరే రాళ్లే అధికారంలోకి బీఆర్ఎస్ రావడానికి పునాది రాళ్లు. 16వ ఆర్థిక సంఘం గురించి మీరు తప్పుడు లెక్కలు చెబితే, మేము బాధ్యతాయుతంగా బలమైన వాదనను వినిపించాం. ఆంధ్రా నాయకుల మీద రేవంత్ రెడ్డి కపట ప్రేమ వలకబోస్తున్నారు. చిన్న జీయర్ స్వామిని, యాదాద్రి నిర్మాణానికి ప్లాన్ ఇచ్చిన ఆనంద సాయిని ఆంధ్రోడు అని రేవంత్ అన్నారు. మరి దానికి ఏమని సమాధానం చెబుతారు. పీఏసీ చైర్మన్ పదవికి ఎన్నిక జరిగిందని రేవంత్ రెడ్డి చెప్పడం హాస్యాస్పదం. ఎలక్షన్ కాదు, సెలక్షన్ ద్వారా ఇది జరిగింది. కరీంనగర్ నుంచి వచ్చి హైదరాబాద్‌లో నీ పెత్తనం ఏంటని అరికెపూడి గాంధీ.. కౌశిక్ రెడ్డిని ప్రశ్నించారు. కౌశిక్ రెడ్డి మాట్లాడారు తప్పా? సెటిలర్ల మీద కౌశిక్ కామెంట్ చేయలేదు. ముందు రెచ్చగొట్టింది గాంధీ. ఆయనకు చెప్పిన సమాధానం అది'అని హరీశ్ తెలిపారు. గురువారం జరిగిన తొక్కిసలాటతో తనకు భుజం నొప్పి మొదలైందని.. డాక్టర్లు ఎమ్మారై స్కాన్ తీసి 15 రోజుల పాటు ఫిజియోథెరపీ సూచించారని హరీశ్ వివరించారు.

## జీఎస్టీ గురించి అడిగితే బెదిరింపులా?

(మొదటి పేజీ తరువాయి)

ఓ ప్రైవేటు కార్యక్రమంలో ఆయన ఆర్థిక మంత్రిని కలిసి క్షమాపణలు చెప్పిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీనిపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు చేసింది. సదరు వ్యక్తిపై కేంద్ర ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడిందని, ఇందుకు గాను సీతారామన్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తోంది. ఈ ఘటనపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పందించారు. అన్నపూర్ణ రెస్టారెంట్ చైన్ యజమాని వ్యవహారంలో నిర్మలా సీతారామన్ తీరు అవమానకరమైనది. పేద మధ్యతరగతి వర్గాల పట్ల జీఎస్టీ పన్ను భూతంలా మారింది. మోదీ ప్రభుత్వ చర్యలతో చిన్న వ్యాపారాల యజమానులు ఆర్థిక దాడులకు గురవుతున్నారు. అధికార అహంకారంతో వారీ విధంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. వస్తువులపై సరళమైన, ఏకరీతి, హేతుబద్ధమైన జీఎస్టీ అవసరమని కాంగ్రెస్ ముందు నుంచి చెబుతోందన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఈ విషయంపై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. తన బిలియనీర్ స్నేహితులు నిబంధనలను వక్రీకరించడానికి, చట్టాలను మార్చడానికి, జాతీయ ఆస్తులను సొంతం చేసుకోవడానికి ప్రయత్నించినప్పుడు ప్రధాని వారికి రెడ్ కార్పెట్ పరుస్తారు. చిన్న వ్యాపారులు మాత్రం నోట్ల రద్దులు, పన్ను దోపిడులు, జీఎస్టీలను ఎదుర్కొంటున్నారు. చివరికి అవమానాలు కూడా వారికే అంటూ దుయ్యబట్టారు. కాంగ్రెస్ అధికార ప్రతినిధి సుప్రియా శ్రీనాథే మాట్లాడుతూ భాజపా తన సభ్యత డ్రైవ్‌లో భాగంగా ఓ సమావేశాన్ని నిర్వహించింది. అన్ని వర్గాల వారిని ఆహ్వానించి మరీ అవమానపరి చారు. భాజపా తమిళనాడు అధికారిక హ్యాండిల్ రెండు వీడియోలను రహస్యంగా రికార్డ్ చేసి షేర్ చేశారు. ఇది వారిని అవమానించినట్లే ప్రజలు తమ సమస్యలను ప్రభుత్వాధి కారులకు చెప్పుకోకపోతే వారికి కావలసిన విధానపరమైన రూపకల్పనలు ఎలా జరుగుతాయని ప్రశ్నించారు. ఈ వీడియోపై తీవ్ర వ్యతిరేకత వస్తుండటంతో తమిళనాడు భాజపా చీఫ్ కె అన్నామలై బహిరంగ క్షమాపణలు చెప్పారు.


## Houston Students Celebrate Ganesh Chaturthi with Traditional Nimarjanam Ceremony

**Tholi akshram Houston - Texas, September13:** A vibrant display of Indian culture and devotion graced Houston as a group of Indian students celebrated Ganesh Chaturthi, culminating in the traditional Nimarjanam (immersion) ceremony today.The ceremony, held at a local community center, was organized by students Shivakiran, Jayanth, and Saikumar, who have been actively involved in promoting Indian cultural festivities within the Houston community. Ganesh Chaturthi, a festival dedicated to Lord Ganesha, is a significant occasion in Hindu tradition, marking the birthday of the elephant-headed deity revered as the remover of obstacles and the patron of arts and sciences.The celebration began with the installation of a beautifully crafted Ganesh idol. The students and community members gathered to offer prayers, perform traditional dances, and partake in a feast. The highlight of the event was the Nimarjanam ceremony, where the idol was immersed in water, symbolizing the deity's return to his heavenly abode. This ritual is a poignant moment of devotion and closure for the festival, signifying both an end and a promise of renewal.Shivakiran, one of the organizers, expressed



his gratitude for the support of the local community and the opportunity to share this cherished tradition'. Celebrating Ganesh Chaturthi here in Houston allows us to connect with our roots and share our rich cultural heritage with the wider community, he said.Jayanth and Saikumar also highlighted the importance of maintaining cultural practices in a globalized world%. The immersion ceremony is a beautiful reminder of the cyclical nature of life and the importance of community spirit. We are grateful for the enthusiasm and participation of everyone who made this event a success,said Jayanth.The event was well-received by attendees, who appreciated the effort put into organizing a traditional celebration far from home. Saikumar noted%, The support and involvement from the community have been overwhelming. It%µ%s heartwarming to see people from diverse backgrounds coming together to appreciate and respect our traditions. As the Ganesh Chaturthi festivities conclude, the sense of unity and cultural pride remains strong among Houston,s Indian student community, reflecting the enduring spirit of the festival and its significance across the globe.Jayanth Rao, Saikumar, Shivakiran, Prasanth, Roshan, Vishal, Vivek, ShivaPrasad.

## ధోణగుట్ట లక్ష్మీనృసింహ స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే నాయిని



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్13:** హంటర్ రోడ్డు శాయంపేట లోని దొణగుట్ట శ్రీశ్రీశ్రీ త్రివేదాద్రి సంతోష లక్ష్మీనృసింహ స్వామి వారిని దర్శించుకున్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి.దొణగుట్ట ఆలయ అభివృద్ధికి అన్నివిధాలుగా అండగా ఉంటానని, స్వామి వారి నిత్య కైనకర్యాలు ఎలాంటి ఓడిదోడుకులు లేకుండా జరిపించాలని కోరారు.ఆలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ దుర్గామాత అమ్మగారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే గారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు, ప్రత్యేక పూజ కార్యక్రమాలు స్వామి వారిని దర్శించుకున్నారు.అంతకముందు దొనగుట్టలో ఏర్పాటు చేసిన శ్రీ గణేశ స్వామి వారి దర్శించుకున్నారు.ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.


## గణపతి స్వామి వారిని దర్శనం చేసుకున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్13:** గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం హనుమకొండ పరిధిలోని పలు డివిజన్ లలో నిర్వహించిన పూజ కార్యక్రమాల్లో పాల్గొని గణపతి స్వామి వారిని దర్శనం చేసుకున్న హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వారి సతీమణి శ్రీమతి నాయిని నీలిమ రెడ్డి.

## మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్13:** మండల కేంద్రంలో బొడ్రాయి ఆవరణలో నెక్కొండ పట్టణ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినటువంటి గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన నర్సంపేట పిసిసి సభ్యులు డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి పట్టణ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్ ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు మండల నాయకులు కుసుమ చెన్నకేశవులుచల్ల శ్రీపాల్ రెడ్డి గంధం రాజు మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి బొమ్మరి బోయిన రమేష్ చల్ల పాపిరెడ్డి ఈదునూరి ప్రభాకర్ మున్నూరు కాపు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుతంగా నిమర్జనలు జరపాలి

**తొలి అక్షరం/పాపన్నపేట,సెప్టెంబర్13:** ప్రజలు శాంతి యుతంగా భక్తి శ్రద్ధలతో వినాయక నిమర్జనాలు చేసుకోవాలని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో నిమర్జన వేడుకలు జరుపుకోవాలని సూచించారు. చెరువుల నిండుగా ఉన్నందునా నిమర్జన సమయంలో వాటి వద్దకు చిన్న పిల్లలను తీసుకెళ్లవద్దని తెలిపారు.రాత్రి అయ్యేలోపు నిమర్జనాలు చేసే విధంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.అధిక సౌండ్ ఉన్న స్పీకర్లు, డీజేలు ఉపయోగించకూడదని పేర్కొన్నారు.ప్రశాంత వాతావరణంలో నిమర్జన వేడుకలు జరుపుకోవాలని తెలిపారు.



## 60వ డివిజన్‌లో రూ.44.25లక్షల వ్యయంతో అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి.సైదులు),సెప్టెంబర్13:** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని 60వ డివిజన్ వడ్డేపల్లిలో రూ.44.25లక్షలతో కాలనీ అంతర్గత రోడ్లు,సైడ్ డ్రైన్ ల నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టిన వరంగల్పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి.పనులను త్వరగతిన పూర్తిచేయాలనీ, కాలనీల్లో అభివృద్ధి కార్యక్రమాలకు అన్నివిధాలా సహాయా సహకారాలు అందిస్తామని అందులో భాగంగా ప్రతి వార్డుల్లో ప్రత్యక్షంగా పర్యటించడం జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,అధికారులు పాల్గొన్నారు.

## ఆయుర్వేద వైద్య సేవలను అందరూ వినియోగించుకోవాలి

**- ఎమ్మెల్యే ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**






**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),సెప్టెంబర్13:** ఆయుర్వేద వైద్య సేవలను అందరూ వినియోగించుకోవాల్సిందిగా పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల తొర్రూర్ నూతన భవనం స్థానిక పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించబడినది.దీంతో 20 లక్షల వ్యయంతో నిర్మించబడిన ఈ భవనం ఆయుర్వేద వైద్య సేవలకు అందుబాటులోకి వచ్చింది. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి,ఆయుష్ శాఖ ప్రాంతీయ ఉపసంచాలకులు డాక్టర్ బి.ప్రమీల దేవి,మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య,జిల్లా వైద్యాధికారి డా. మురళీధర్,ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డా.సుగుణాకర్ రాజు,ఆర్డిఓ నరసింహారావు, తహసిల్దార్ శ్రీనివాస్,వైద్యులు నిరంజని,రవికుమార్, జ్వలిత, మిరాజ్, ప్రియాంక,మానస, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## గణపతి దేవుడికి శతనామార్చన

**- అర్చకులు దాస్యం రంగనాథ స్వామి**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి.సైదులు),సెప్టెంబర్13:** గురిజాల గ్రామం నర్సంపేట మండలం లోని గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం సాయంకాలం మహిళా సంఘం గల్లీలో పూజా కార్యక్రమంలో గొడిశాల మమత,సదానందం గౌడ్ గురిజాల మాజీ సర్పంచ్ మరియు 2016-17 పదవ తరగతి బ్యాచ్ మర్ద సతీష్ గౌడ్ వెన్నెల దంపతుల మహిళలు గల్లి సభ్యులు సౌజన్యంతో భక్తుల మధ్య అర్చకులు దాస్యం రంగనాథ స్వామి తోలుత శ్రీ లక్ష్మీ అష్టోత్తర,వరసిద్ధి వినాయక శతనామావాలి చేయించారు.నవరాత్రి ఉత్సవంలో ఆదివారం సాయంత్రం మహా అన్న ప్రసాధ కార్యక్రమంతో పాటు ప్రత్యేక పూజలు ఉంటాయని తీర్థ ప్రసాధ వితరనతో కార్యక్రమం ముగిసినదనీ అర్చకులు దాస్యం రంగనాథ స్వామి తెలిపారు.

## సుదీర్ఘ కాల సమస్య సుగుమం చేసిన నేత చరిత్ర తిరగరసిన రాజేంద్రుడు


**- అవధులు లేని అభిమానాన్ని చురగొన్న ఎమ్మెల్యే నాయిని**





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), సెప్టెంబర్13:** మా ఆపద మీదనుకోని అండగా నిలిచి చిరకాల కోరిక పట్ల మహానగరానికి నూతన అధ్యయనం చేసిన నయీమ్ నగర్ బ్రిడ్జి నిర్మాణం పట్ల వ్యాపార వర్గాల శ్రేణులు తమ కృతజ్ఞతను వినూత్నంగా చాటుకున్నారు.వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయి రాజేందర్ రెడ్డి కి తమ కృతజ్ఞతా భావాన్ని చాటుకుతూ చవాన్ వేణు ఆధ్వర్యములో హనుమకొండ చౌరస్తా వ్యాపార వర్గాల శ్రేణులు సిపి రెడ్డి కాంప్లెక్స్ ఆవరణలో పూలతో అభిషేకం చేశారు.ఈ వేడుకలో వ్యాపారులు ,సిపి రెడ్డి కాంప్లెక్స్ అధ్యక్షులు తంగళ్లపల్లి గిరిదర్, బట్టల వ్యాపార తరపున జమంజోతి రాజు,శ్రీను ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ తరపున అధ్యక్షులు లింగమూర్తి, పన్నాల ఆదిత్య మూర్తి, లక్కం రాజు,టైలర్స్ అసోసియేషన్ తరపున ఓంకార్ మరిన్ని వ్యాపార సంస్థల నేతలు ఉన్నారు.ఈ సందర్భంగా వ్యాపార వర్గాల వారు మాట్లాడుతూ...గత పాలకుల అలసత్వం అని తెలిసి కూడా ఏ ఒక్కరోజు ప్రస్తావించని నాయకుడు రాజేందర్ రెడ్డి. పెద్దమ్మోరి సమస్య పరిష్కరించాలని ఏ ఒక్కరు కూడా ఎమ్మెల్యే దృష్టికి ఎన్నికల ముందు తీసుకు వెళ్లలేదు.సాకులు వెతుకులాడుకొని సమస్యల పక్కనపెట్టి కాలయాపన చేసిన రాజకీయ నాయకులు ఎందరో చూసాము.నయీమ్ నగర్ బ్రిడ్జి నిర్మాణం కొరకు అన్య క్రాంతానికి గురైన స్థలాలను వెనక్కి తీసుకొచ్చిన ఏకైక నాయకుడు రాజేందర్ రెడ్డి.ఎన్నో ఏళ్లుగా వర్షాకాల వరదలలో కొట్టుమిట్టాడే చాలా ప్రాంతాలకు చరిత్రలో నిలిచిపోయే ఒక నూతన అధ్యాయాన్ని సృష్టించిన నేతకు ఈ సన్మానం చాలా చిన్నదని అన్నారు.ఎమ్మెల్యేగా గెలిచిన అనతి కాలంలో (9నెలల వ్యవదిలో) మహోత్తర అభివృద్ధి చేసిన ఏకైక నాయకుడని కొనియాడారు.రానున్న రోజులో ఎమ్మెల్యే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి వాణిజ్య వ్యాపార వర్గాలకు మహానగర ప్రజలకు మేలు చేయాలని ఆకాంక్షించారు.

## మీడియా అకాడమిక్ చైర్మన్‌కి సీనియర్ జర్నలిస్టు క్రాంతికుమార్ వినతి



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి.సైదులు), సెప్టెంబర్13:** తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులు రిపోర్టర్ల పై జరిగే దాడులపై తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి సుమారు 2014 నుండి 2023 జర్నలిస్టులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ఇండ్ల పంపిణీ,అక్రిడేషన్ విషయంలో జరిగిన అన్యాయాలపై యూట్యూబ్ ఛానల్ పై,అలాగే కొందరు ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ అక్రిడేషన్ సంపాదించుకున్నటువంటి వ్యక్తులపై ఒకే ఇంట్లో రెండు మూడు అక్రిడేషన్ కలవారిపై, అనర్హులైనటువంటి యూట్యూబ్ ఛానల్ రిపోర్టర్లు, జర్నలిస్టులు కానటువంటి కొందరి వ్యక్తులపై పర్మిషన్ లేకుండా వివిధ ఛానల్లు నడిపే వ్యక్తులపై,తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్క నియోజకవర్గంలో,జిల్లా పరిధిలో ఉండే ప్రెస్ క్లబ్లో వివిధ రకాల అంశాలపై తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డికి ఫిర్యాదు చేయడమైందనీ సీనియర్ జర్నలిస్టు క్రాంతికుమార్ తెలిపారు.వర్కింగ్ జర్నలిస్టులకు అర్హులైనటువంటి వారికి తెలంగాణ గవర్నమెంట్ నుండి అలవెన్సెస్ ఇండ్ల పంపిణీ విషయం పై చర్చించడం జరిగిందనీ అన్నారు.జర్నలిస్టుల మీడియా రిపోర్టర్ల పై జరిగే దాడులు అంశాల గురించి చర్చించడం జరిగిందనీ తెలిపారు.అనంతరం మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి చెప్పినటువంటి వివిధ అనర్హులైన యూట్యూబ్ ఛానల్ ను అనర్హులైన రిపోర్టర్లు,జర్నలిస్టులపై రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న అందర్నీ కూడా వెరిఫై చేసి అర్హులైన వారికి న్యాయం చేస్తానని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రిపోర్టర్ నరేందర్ పాల్గొన్నారు.

## టీవైజెఎఫ్ యూనియన్ జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాము

**- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ప్రభుత్వ సలహాదారు వేం.నరేందర్**






**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్13:** టీవైజెఎఫ్ యూనియన్ జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం చూపే విధంగా చూస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వ సలహాదారు వేం.నరేందర్ రెడ్డి లు అన్నారని టీవైజెఎఫ్ జనగామ జిల్లా అధ్యక్షుడు గజ్జలజీవన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దొమ్మటి సాంబయ్య తో కలిసి టీవైజెఎఫ్ యూనియన్ జర్నలిస్టుల సమస్యలపై చర్చించినట్లు ఆయన తెలిపారు.టీవైజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు,సీనియర్ జర్నలిస్ట్, డాక్టర్ తనుగుల జితేందర్ రావు సూచన మేరకు మంత్రిని కలిసి టీవైజెఎఫ్ యూనియన్ జర్నలిస్టుల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు ఈ సందర్భంగా జీవన్ తెలిపారు.అనంతరం మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి,ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి లు సానుకూలంగా స్పందించి జర్నలిస్టుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి దోహదపడతామని తెలిపారని అన్నారు.

## ఎంతో మందికి విద్యాదానం చేసిన మురళి సార్ ఇక లేరు

**- ఇనుగుర్తి గ్రామంలో అన్ని వర్గాల ప్రజలకునీ సేవలు మరువలేనివి మిత్రమా**

**- గండు నాగన్న మిత్రుడు కోసం ఒక వాక్యం**

**తొలి అక్షరం/ఇనుగుర్తి,సెప్టెంబర్13:** నువ్వు ఒక పేద కుటుంబంలో పుట్టి విజ్ఞాన్ స్కూల్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో ఎంతో మందికి విద్యా దానము చేసి వారి జీవితాలలో ఒక ఉన్నతమైన భవితవ్యపు వెలుగులు నింపిన గనుడివి మురళి సార్. ఇనుగుర్తి గ్రామంలో అన్ని వర్గాల ప్రజలకు.. నీ..నిస్వార్ధపు.. సేవలు.. మరువలేని విమిత్రమా.డబ్బు,సంపదలు కాదు. నీలాంటి ఒకసామాన్యపు విద్యావేత్త ఎంతోమంది విద్యార్థులకువిద్యతో పాటు జనరల్ గా వారికి రోజు వారి దినచర్యలో భాగంగానూ కుటుంబంలో తల్లిదండ్రులతో పిల్లలు ఎలా మెలగాలి అనే మెలకువలు నేర్పిన మేటి బహు మానవశాలివి.మహామనిషివి ఇనుగుర్తి గ్రామ మనందరి ఆప్తుడు మిత్రుడు శ్రేయోభిలాషి ఎనగందుల మురళి పవిత్రమైన ఆత్మకుగాను శాంతిని చేకూర్చాలని ఆ భగవంతుణ్ణి సదా కోరుకుంటూ ఎనగందుల మురళికి జోహార్లు తెలియజేస్తున్నా. **- గండు నాగన్న**

## దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రేస్ నాయకులు

**తొలి అక్షరం/నెల్లికుదురు,సెప్టెంబర్13:** మండల కేంద్రంలో ఇటీవల మరణించిన నీలం సరోజన పదవరోజు కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి వరి పెల్లి పూర్ణచందర్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కుంట్ల మౌనేందర్ పూలు వేసి ఘన నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారితోపాటు మండల కాంగ్రెస్ నాయకులు సలుగు బ్రహ్మయ్య పులి శ్రీనివాస్ హెచ్ మల్లేష్ కొంపెల్లి శ్రీశైలం బత్తిని మల్లయ్య సంతోష్ నాయక్ సలుగు వెంకన్న భూతరాజ్ శ్రీను పాల్గొని ఘన నివాళులు అర్పించారు.



# బంధం చెరువులో మట్టి దొంగలు

**- రోడ్లుకు తరలిస్తున్న వైనం - నిబంధనలకు విరుద్ధంగా పెద్ద గుంతలు**

**- మట్టి మాఫియాపై చర్యలేవీ? - పట్టించుకోని అధికారులు**



**తొలి అక్షరం/నర్సింహులపేట,సెప్టెంబర్13:** మట్టి మాఫియా అండతో చెరువు నుంచి అక్రమంగా మట్టి తరలించి రోడ్లుకు వాడుతున్నారు.చెరువు గండి పడి రైతులు బాధ పడుతుంటే,చెరువు మట్టి అమ్ముకొని మరికొంతమంది సంతోషపడుతున్నారు. మండల కేంద్రంలోని బంధం చెరువు లో శుక్రవారం జెసీబీతో మట్టిని తోలుతూ కొందరు లీడర్లు సొమ్ము చేసుకుంటున్నారు.అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం చెరువులో శిఖం భూమిలో ఇష్టానుసారంగా పెద్ద ఎత్తున మట్టి త్రవ్వకాలు నిర్వహిస్తున్నారు.చెరువుల్లో మట్టి తరలించే క్రమంలో ముందస్తుగా రెవెన్యూ,ఇరిగేషన్ శాఖ అధికారుల ద్వారా అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. కాగా అధికారులకు ముందస్తుగా ఒక్కో జేసీబీ లెక్కన మామూళ్లు అప్పజెప్పడం వల్లనే గత కొన్ని రోజులుగా మట్టి తరలిస్తున్నా అధికారులు ఏమీ తెలియనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంత జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి.అధికారులు స్పందించి మట్టి మాఫియాను అడ్డుకొని చెరువులను, ప్రభుత్వ భూములను కాపాడాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

# బెల్లం వ్యాపారాలపై ఉక్కు పాదం

**- బెల్లం దందపై దడ పుట్టిస్తున్న పోలీసులు - 7.5 క్వింటాళ్ల నల్ల బెల్లం, బెల్లం పొడరు ఒక క్వింటా పట్టిక పట్టివేత: ఎస్సై సురేష్**



**తొలి అక్షరం/ నర్సింహులపేట, సెప్టెంబర్13:** అక్రమంగా ఏడున్నర క్వింటాళ్ల నల్ల బెల్లం, ఏడున్నర క్వింటాళ్ల బెల్లం పౌడరు, ఒక క్వింటా పట్టికను అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్నట్లు నర్సింహులపేట ఎస్సై మాలోతు సురేష్ శుక్రవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం..శుక్రవారం మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలంలోని వస్రాం తండాలో పెట్రోలింగ్ చేస్తుండగా తెల్లవారుజామున మూడు గంటల ప్రాంతంలో మండలంలోని గోల్ తండా కు చెందిన ఇద్దరు వ్యక్తుల ను పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. వస్త్రం తండా గ్రామ శివారులో కొత్త తండాలో ఓ ఇంటి దగ్గర గుర్తు తెలియని వాహనం కనిపించడంతో అక్కడికి వెళ్లి చూడగా ఇంట్లో ఉన్న టాటా ఏసీ వాహనంలో ఏడున్నర క్వింటాళ్ల నల్ల బెల్లం, ఏడున్నర క్వింటాళ్ల బెల్లం పౌడరు, ఒక క్వింటా పట్టికను పట్టుకొని, అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సురేష్ తెలిపారు.అనంతరం ఎస్సై మాట్లాడుతూ.. నల్ల బెల్లం అక్రమ రవాణా చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించినట్లు తెలిపారు.ఎంతటి వారైనా నిబంధనలకు వ్యతిరేకంగా ప్రవర్తించినట్లయితే వారిపై చట్టమైన చర్యలు ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది విజయ్,రమేష్ తదితరులు ఉన్నారు.

# వరలక్ష్మి కుంకుమ పూజలో మహిళా మణులు

**- పలు మండపాలలో ఘనంగా వరలక్ష్మీ పూజలు**

**- దేవేందర్ శర్మ ఆధ్వర్యంలో వరలక్ష్మి పూజలు**

**తొలి అక్షరం/నరసింహులపేట,సెప్టెంబర్13:** మండల కేంద్రంలోని చౌరస్తాలో శ్రీ విఘ్నేశ్వర భక్తబృందం ఆధ్వర్యంలో శివాలయం అర్చకులు దేవేందర్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన వరలక్ష్మి కుంకుమ పూజలో భక్తితో అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళా మణులు.ఈ సందర్భంగా గణేష్ నవరాత్రి ఉత్సవ కమిటీవారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గణేష్ మహారాజ్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుకుంటు న్నామని,అందులో భాగంగానే శుక్రవారం వరలక్ష్మీ కుంకుమ పూజా కార్యక్రమం నిర్వహిస్తున్నామని,చాలా మంది మహిళలు భక్తితో కుంకుమ పూజలో పాల్గొన్నారని అన్నారు.పూజలో పాల్గొన్నవారికి ఇంకా భక్త మహాశయులకు అందరికీ అమ్మవారి కృపా కటాక్షాలు గణేషుని ఆశీర్వాదాలు ఉండాలని పాడిపంటలు మంచిగా పండి,మంచి ఆరోగ్యంతో ప్రజలందరు జీవించేలా విఘ్నాలు తొలగించే విగ్న నాయకుని ఆశిష్యులు ఆ ముక్కోటి దేవతల ఆశీస్సులు భక్తులందరిపై ఉండాలని భక్తులు కోరుకున్నారు అనంతరం మండల కేంద్రంలో మారుతి నగర్. హై స్కూల్ . గాంధీ బజార్. ఎస్సీ కాలనీ. మాలముత్యాలమ్మ పొట్టి శ్రీరాములు. తిరుపతమ్మ గుడి తో పాటు పలు విగ్నేశ్వర మండపాలలో శుక్రవారం ఘనంగా వరలక్ష్మి వ్రతాలు మహిళలు సుమారు 200 మంది పూజలో పాల్గొన్న మండలంలోని అన్ని గ్రామాలలో శుక్రవారం వరలక్ష్మీ కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వివిధ మండపాల భక్త బృందం యూత్ బృందంలు పాల్గొన్నారు.





# కుంకుమపూజ హోమం నిర్వహించిన యంగ్ స్టార్ యూత్

**- కుంకుమపూజ హోమంలో పాల్గొన్న జున్ను కనుకయ్య యాదవ్ దంపతులు**

**తొలి అక్షరం/పర్వతగిరి,సెప్టెంబర్13:** పర్వతగిరి మండలం జమాల్ పురం గ్రామంలో యంగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈ రోజు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు జున్ను కనుకయ్య –యశోధ దంపతులు కుంకుమపూజ మరియు హోమం నిర్వహించారు.ఈ సందర్భంగా జున్ను కనకయ్య మాట్లాడుతూ జమాల్ పురం గ్రామస్తులు అందరు సుఖ సంతోషంతో ఉండి ప్రజలందరికీ మంచి జరగాలని ఎంఎల్ఏ నాగరాజు వారి కుటుంబ సభ్యులు సుఖ సంతోషంతో ఉండాలి అని ఘనేషుణ్ణి వేడుకున్నట్టు వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యంగ్ స్టార్ కమిటీ సభ్యులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పిండిప్రోలులో ఓం శ్రీ సాయి గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమ పూజ

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,సెప్టెంబర్13:** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తిరుమలాయపాలెం మండలంలోని పిండిప్రోలు గ్రామంలోని బీసీ కాలనీ లో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద గ్రామస్తులు శుక్రవారం ఘనంగా సాముహిక కుంకుమ పూజను నిర్వహించారు.పూజారి ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాముహిక పూజల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.పూజల్లో బాగంగా ప్రజలందరూ పాడి పంటలతో, సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలని గణనాథున్ని వేడుకున్నారు. మహిళలు ఉదయాన్నే ఇల్లు వాకిలి శుభ్రం చేసుకుని,కుటుంబంతో సహా స్నానమాచరించి భక్తి శ్రద్ధలతో పూజలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఓం శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు కొత్త శ్రీనివాస్ కట్టోజు బ్రహ్మాచారి కట్టోజు వెంకటాచారి వడ్లమూడి వినయ్ కుమార్ కాంపాటి రవీందర్ గజ్జల వీరేందర్ గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# విద్యుతులైన్ల మరమ్మతులు పనిలో నిమగ్నమైన సిబ్బంది

**తొలి అక్షరం/తిరుమలయపాలెం,సెప్టెంబర్13:** తిరుమలాయపాలెం మండలం బీరోలు బంధం పల్లి గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఈదురుగాలులకు విద్యుత్ స్తంభాలు 80,4 ట్రాన్సుర్లు బీరోలు సబ్ స్టేషన్ వ్యాప్తంగా కూలిపోవడంతో రోడ్లపై ఇరువైపు లో ఉన్న టౌన్ లైన్ 11 కెవి 33 కెవి లైన్ పొలాల్లో విద్యుత్ స్తంభాలు విద్యుత్ తీగలు నేలకోరవడంతో తక్షణమే సిబ్బంది విద్యుత్ అధికారులు తమ సిబ్బందితో మరమ్మతులు చర్యలు చేపట్టారు ఏడి కొక్య నాయక్ఏఈ శంకర్ ఆదేశాల మేరకు స్పందించి బీరోలు విద్యుత్ సిబ్బందితో మరమ్మతులు చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ గడ్డి కొప్పుల రాములు,ఏఎల్ఎం కిషోర్,అన్ మాన్ కృష్ణ పాల్గొన్నారు.



# విజ్ఞాన్ స్కూల్ ఉపాధ్యాయుడు మురళి కన్నుమూత

**- ఎంతోమందికి చదువు చెప్పిన టీచర్ పిన్న వయసులోనే మృతి**


**- ఆయన శిష్యులు శోకసముద్రం**



**తొలి అక్షరం/ఇనుగుర్తి,సెప్టెంబర్13:** మండల కేంద్రం ఇనుగుర్తి కి చెందిన విజ్ఞాన్ స్కూల్ సీనియర్ ఉపాధ్యాయులు వేనగండ్ల మురళీమోహన్ కిడ్నీ సంబంధిత అనారోగ్య సమస్యతో శుక్రవారం కన్నుమూశాడు.ఎంతోమందికి చదువు చెప్పిన టీచర్ పిన్న వయసులోనే అకాల మృతి చెందడంతో ఆయన శిష్యులు శోకసముద్రంలో మునిగిపోయారు.పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ గంజి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ....ఎంతో క్రమశిక్షణ అంకితభావం కలిగిన ఉపాధ్యాయుడు మురళీమోహన్ ఈ లోకాన్ని వీడి వెళ్లడం జీర్ణించుకోలేని విషయమని కన్నీటి పర్యంతమయ్యారు.కాగా మురళీమోహన్ కు భార్య స్వప్న, కుమారుడు హర్షవర్ధన్ కూతురు అక్షయలు ఉన్నారు.

# ఘనంగా కుంకుమ అర్చన క్విజ్ పోటీల కార్యక్రమం

**- నవయువ సేవ సంఘం ఆధ్వర్యంలో - విద్యతోనే ఉన్న స్థాయికి చేరుతాం**





**తొలి అక్షరం/పాపన్నపేట,సెప్టెంబర్13:** విద్యతోనే ఉన్నత స్థాయికి ఎదుగుతామని పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు.శుక్రవారం పాపన్నపేటలో క్విజ్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ఆయన చేతిలో మీదుగా బహుమతులు అందజేశారు. నవయువసేవా సంఘం, గణేష్ మండలి ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన క్విజ్ పోటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విద్యార్థులు పోటీతత్వంతో చదవాలన్నారు.చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు. చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని పేర్కొన్నారు.విజేతలకు బహుమతులు అందజేశారు.అంతకుముందు మండపం వద్ద మహిళలు కుంకుమార్చన నిర్వహించారు.ఏఎస్సై సంగన్న, మాజీ సర్పంచి గురుమూర్తి గౌడ్, నాయకులు నరేందర్ గౌడ్, చోటు, ఉపాధ్యాయులు నాగరాజు, నవయువ సేవా సంఘం సభ్యులు సురేందర్ సింగ్, ఆంజనేయులు, సాయి ప్రశాంత్, వికాస్, నితిన్, దిలీప్, శరత్, భాస్కర్, లింగం, శివాజీ, సంతోష్, అఖిల్, తదితరులున్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న టీవీ 5 రిపోర్టర్ గండి విష్ణు

**- సీతారాం నాయక్ తండాలో గండి విష్ణు ఆధ్వర్యంలో బట్టల పంపిణీ**



**తొలి అక్షరం/మరిపెడ,సెప్టెంబర్13:** మరిపేడ మండలం సీతారాం నాయక్ తండాలో గత కొన్ని రోజుల క్రితం ఆకేరు వాగు ప్రవాహానికి మునిగిపోయిన తండాలో వరద బాధితుల పిల్లలకు డోర్నకల్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు టీవీ 5 విష్ణు సీతారాం నాయక్ తండ లో 40 మంది పిల్లలకు సొంత ఖర్చులతో దుస్తులను,పండ్లను ఎలక్ట్రానిక్ మీడియా,ప్రింట్ మీడియా విలేకరుల సమక్షంలో అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ఆకేరు వాగు చేసిన తీవ్ర నష్టానికి వరద ముంపు గ్రామాలు ఇంకా కోలుకోలేని స్థితిలో ఉన్నాయని,కావున స్వచ్ఛంద సంస్థ వాళ్ళు,మానవతావాదులు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మిగతా ప్రెస్ మిత్రులు తండా ప్రజలు ఉన్నారు.

# పట్టిక, బెల్లం పట్టివేత

**- క్వింటాల్ నల్ల బెల్లం,1 క్వింటాల్ పట్టిక**

**- ఎస్సై చిర్ర రమేష్ బాబు**



**తొలి అక్షరం/నెల్లికుదురు,సెప్టెంబర్13:** అక్రమంగా తరలిస్తున్న నల్ల బెల్లం ,పట్టిక తరలిస్తున్న మూటను పట్టుకొని అదుపులోకి తీసుకువడం జరిగిందని ఎస్సై రమేష్ బాబు వెల్లడించారు. ఎస్సై రమేష్ బాబు కథన ప్రకారం మహబూబాబాద్ మండలం సయోధ్య గ్రామానికి చెందిన గుగ్లోత్ నెహ్రూ అక్రమంగ ఆలేరు స్టేజీ వద్ద 22 క్వింటల్స్ నల్ల బెల్లం 1 క్వింటాల్ పటిక ను అక్రమముగా ఒక ట్రక్ నందు రవాణా చేస్తుండగాపట్టివేయడం జరిగిందన్నారు. గుగ్లోతు నెహ్రూ పై కేసునమోదు చేయడం జరిగిందన్నారు.నిషేధిత అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపి అణచివేయడం జరుగుతుందన్నారు.

# ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ , జనరల్ సెక్రెటరీ , ట్రెజరర్ రెండోవ సారి ఏకగ్రీవంగా ఎన్నిక



**తొలి అక్షరం/ఖమ్మం, సెప్టెంబర్ 13 :** ఐఎంఏ హాల్ లో జరిగిన సమావేశంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు కలిసి ఇనామస్ గా రెండోవ సారి ప్రెసిడెంట్ గా డాక్టర్ కంభంపటి నారాయణ రావు , జనరల్ సెక్రెటరీగా డాక్టర్ కే.జగదీశ్ బాబు అలాగే ట్రెజరర్ గా డాక్టర్ గుబ్బల స్వప్న ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . ఈ సందర్భంగా ఇండియన్ మెడికల్ (ఐఎంఏ) అసోసియేషన్ సభ్యులు , పలువురు డాక్టర్లు మరియు శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపారు .

# ముందస్తుగా నిమజ్జన ఏర్పాట్లును పరిశీలించిన ఎస్సై ప్రసాద్



**తొలి అక్షరం/టేకుమట్ల, 13:** టేకుమట్ల ఎస్సై గోగికారి ప్రసాద్ పోలీస్ సిబ్బందితో కలిసి మండలోని అన్ని గ్రామాలలో నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. వినాయక నిమజ్జన ఏర్పాట్ల కొరకు రామకృష్ణాపూర్( టి )గ్రామ శివారులో ఉన్నటువంటి చెరువు వద్ద ముళ్ళ చెట్లను, పొదలను జేసీబీ సహాయంతో తొలగించారు. వివిధ గ్రామాలకు చెందిన సుమారు 10 వినాయకుని నిమజ్జనాలు జరుగుతాయని తెలిపారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎలాంటి గొడవలకు తావు లేకుండా చూడాలని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు ఆదేశించారు. ఎస్సై తోపాటు, గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు బోండ్ల మహేష్, అచ్చే సంతోష్, మాజీ సర్పంచ్ గునిగంటి మహేందర్, కానిస్టేబుల్ సుమన్,శ్రీనివాస్ కలసి నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు.

# రేకుల షెడ్డు పనులు ప్రారంభం చేసినా కాంగ్రెస్ నాయకులు

**తొలి అక్షరం/గంగాధర, సెప్టెంబర్ 13:** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోచొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే Dr. మేడిపల్లి సత్యం గారి ఆదేశాల మేరకు గంగాధర సబ్ రిజిస్టార్ ఆఫీస్ ముందు రిజిస్ట్రేషన్ కు వచ్చినటువంటి ప్రజలకు ఇబ్బంది కలగ కుండా ఉండటం కొరకు రేకుల షెడ్డు పనులు ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి గారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు పడాల.రాజన్న,మార్కెట్ కమిటీ మాజి డైరెక్టర్ మ్యాక.వినోద్, జవ్వాజి.మహేందర్,గంగాధర.ప్రవీణ్, తాళ్ల.అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# వినాయకనీ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన కరుణాకర్ భవాని దంపతులు

**- భగవంతుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి - ప్రజలందరూ భక్తి భావంతో మెలగాలి - అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది - జిల్లా కాంగ్రెస్ నాయకులు చావా శివరామకృష్ణ సహకారంతో నిర్వహించిన అన్నదానం**

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,సెప్టెంబర్13:** తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో వినాయకుడికి భక్తి శ్రద్ధలతో పూజలను అందిస్తున్న సందర్భంగా పూజను కన్నోజు కరుణాకర్ భవాని వారి కుటుంబ సమేతంగా గణనాథుడికి పూజలో పాల్గొని ఉరువడా అంత గ్రామంలో ప్రజలకు ఏ అడ్డంకులు ఏ వ్యాధులు ప్రబలకుండా సుఖ సంతోషాలతో ఉండాలని



వెడుకున్నట్లు వారు తెలిపారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని కుల మత బేధం లేకుండా ప్రజలందరూ కలిసి మెలసి ఉండాలని ఆ గణనాథుని ఆశీస్సులు ఎల్లవేళలా ప్రజలకు ఉండాలని మరియు జీవించాలని వేడుకోవడం జరిగిందని తెలిపారు. ప్రజలందరూ దైవ సన్మార్గంలో నడిచినట్లయితే శాంతి ముక్తి మార్గం లభిస్తుందని కరుణాకర్ అన్నారు. గణేష్ మండపం వద్ద కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్ని దానాలలో అన్నదానం గొప్పదని తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమం జిల్లా కాంగ్రెస్ నాయకులు చావా శివరామకృష్ణ సహకారంతో నిర్వహించడం చాలా సంతోష కరంగా ఉందని అదేవిధంగా ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో సంతోషంగా పండుగ జరుపుకోవాలని పేర్కొన్నా రు. ఈ అన్న ప్రసాదాన్ని గ్రామ ప్రజలతో పాటు చుట్టుప్రక్కల ప్రజలు కూడా పెద్ద ఎత్తున పాల్గొ న్నారు. యువత కూడా ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. కుల మతాలకతీతంగా వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతోపాటు సేవా దృక్పథం అలవాటవుతుందని గ్రామంలో స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు. వినాయక చవితి నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో జరుపుకుంటూ లోక కళ్యాణార్ధం క్షేమం కోసం పూజలు అన్నదనాల్లో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి గణేష్ కమిటీ సభ్యులు గోకినపల్లి మహేష్ అల్లో మల్ల గోపి జాల గణేష్ అంగిరేకుల గోపి నల్లబోతు సాయి అనుగంటి మహేష్ మండల యువజన కాంగ్రెస్ నాయకులు దూదిమెట్ల వెంకట్ దండే బోయిన యుగంధర్ పాల్గొన్నారు.

# ఘనంగా ఆర్ ఎస్ ప్లాజా వారి గణేష్ నవరాత్రి ఉత్సవాలు

**- భక్తితో కుంకుమ పూజలో మహిళా మణులు**



**తొలి అక్షరం/మరిపెడ,సెప్టెంబర్13:** మరిపెడలోని పోలీసు స్టేషన్ ఎదురు ఆర్ ఎస్ ప్లాజా గణేష్ ఉత్సవ కమిటీ నిర్వహి ంచిన కుంకుమ పూజలో భక్తితో అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళా మణులు. ఈ సందర్భంగా రేసు సత్తి రెడ్డి గణేష్ నవరాత్రి ఉత్సవ కమిటీవారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గణేష్ మహారాజ్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుకుంటున్నామని ఉత్సవాల్లో ప్రతిభ కనబరిచిన వారికి ప్రత్సాహక బహుమతులు ఇచ్చి సత్కరించుకుంటున్నామని,అందులో భాగంగానే ఈ రోజు కుంకుమ పూజా కార్యక్రమం నిర్వహిస్తున్నామని,చాలా మంది మహిళలు భక్తితో కుంకుమ పూజలో పాల్గొన్నారని అన్నారు. పూజలో పాల్గొన్నవారికి ఇంకా భక్త మహాశయులకు అందరికీ అమ్మవారి కృపా కటాక్షాలు గణేషుని ఆశీర్వాదాలు ఉండాలని పంటలు మంచిగా పండి,మంచి ఆరోగ్యంతో ప్రజలందరు జీవించేలా విఘ్నాలు తొలగించే విగ్న నాయకుని ఆశిష్యులు ఆ ముక్కోటి దేవతల ఆశీస్సులు మనందరిపై ఉండాలని పూజలో వేడుకున్నామన్నారు. ఈ పూజా కార్యక్రమంలో మరిపెడ పట్టణ మహిళా భక్తులు,ఆర్ ఎస్ ప్లాజా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ కళాశాలలో ఫ్రెషర్ పార్టీ

**తొలి అక్షరం/నర్సింహులపేట,సెప్టెంబర్13:** ఆదర్శ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఫ్రెషర్ పార్టీ నిర్వహించారు. మంగళవారం మండల కేంద్రంలోని మోడల్ కళాశాలలో ప్రిన్సిపల్ ఆనంద్ బాబు అధ్యక్షతన ఫ్రెషర్ పార్టీ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాహసిల్దార్ నాగరాజు హాజరై మాట్లాడారు. చదువులో విద్యార్థులు ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని, సమాజంలో మానవతా దృక్పదాన్ని అలవరుచుకోవాలని, కష్టపడి చదివితే ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి క్రమశిక్షణలో చదివి ఉన్నత స్థానంలో అధిరోహించాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ ఆనంద్ బాబు మాట్లాడుతూ.. విద్యార్థులకు ఎన్నో విలువైన సూచనలు సందేశాలు ఇచ్చారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు చేసిన నృత్యాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.




# 16 వ విడత సామాజిక తనిఖీ సమన్వయ సమావేశం



**తొలి అక్షరం/పర్వతగిరి,సెప్టెంబర్13:** పర్వతగిరి మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో 16 వ విడత సామాజిక తనిఖీ సమన్వయ సమావేశం ఎంపిడిఓ మాలోతు శంకర్ నాయక్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడిఓ గారు మాట్లాడుతూ మండలంలోని 33 గ్రామ పంచాయతీలలో ఏప్రిల్ 1,2023 నుండి ఆగస్టు 31,2024 వరకు ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులు అన్నింటినీ తనిఖీ చేస్తారని రేపటి నుండి తనిఖీ బృందాలు గ్రామాలకు వచ్చి ప్రతి గ్రామంలో 3 నుండి 4 రోజులు గ్రామంలోనే ఉండి పనులను పరిశీలించడం జరుగుతుందని టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు సామాజిక తనిఖీ బృందం నకు సహకరించి అన్ని పనులను తనిఖీ చేయించుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ మాలోతు శంకర్ నాయక్, ఎంపిఓ శ్రీనివాస్,సాయి జ్ఞానేందర్,చెన్నకేశవులు, సుశీల్ కుమార్,రాజు,టెక్నికల్ అసిస్టెంట్లు,పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న మరిపెడ మండల ఫాస్టర్స్

**- వరద బాధితులకు సహాయం చేసిన ప్రేమ స్వరూపి మినిస్ట్రీస్**



**తొలి అక్షరం/మరిపెడ,సెప్టెంబర్13:** మరిపెడలోని ఫాస్టర్స్ పీఎస్ఎమ్ టీం.. ప్రేమ స్వరూపి మినిస్ట్రీ వ్యవస్థాపకులు డా.పాల్ విశ్వనాథం ఆధ్వర్యంలో ఖమ్మం లోని కాలవోడ్డ్,బోక్కల గడ్డ,జలగం నగర్,రామన్న పేట,రాజీవ్ గృహకల్ప, తదితర కాలనీలో ప్రకృతి విలయానికి వరదలో ఇండ్లు,వస్తువులు కొట్టుకుపోయి నిరాశ్రయులైన వారికి ప్రేమ స్వరూపి మినిస్ట్రీ వ్యవస్థాపకులు డా"పాల్ విశ్వనాథం ఆదేశాల తో మరిపెడ మండల పాస్టర్స్ 60 కుటుంబాలకు నిత్యావసర వస్తువుల తో కూడిన సామాగ్రిని,వంట పాత్రలు,దుప్పట్లు, వస్త్రాలను మరిపెడ మండల ఫాస్టర్స్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాస్టర్స్ పీఎస్ఎమ్,టీమ్ మెంబర్స్ మరిపెడ మండల పాస్టర్స్ ప్రెసిడెంట్ సూరబోయిన దావీదు,కిరణ్ బాబు, ప్రసాద్,జేమ్స్, బోయాజ్,ప్రభుదాస్,మధు, ప్రవీణ్ కుమార్,సిస్టర్ బీన,రవి తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదానం



**తొలి అక్షరం/ పెద్దవంగర, సెప్టెంబర్13:** మండలంలోని వడ్డేకొత్తపెల్లి గ్రామ బస్టాండ్ సమీపంలో గణపతి నవరాత్రి ఉత్సవ మండపం దగ్గర గణపతి భక్తులు భక్తి శ్రద్ధలతో రుచి కర వంటలు చేసి,గణ నాధుడికి సమర్పిస్తుంటారు. దానిలో భాగంగా శ్రీ విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో దాతలు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి యూత్ అధ్యక్షులు బొల్లు కుమార్ యాదవ్ తోటి మిత్రులు శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్త బృందం మహిళలు స్వచ్ఛందంగా భక్తులకు మహా అన్న ప్రసన్నం చేశారు. ఈ గణపతి దగ్గర ప్రతీ సంవత్సరం 1000 మందికి సరిపడా భోజనం తయారు చేస్తారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు కుమార్ యాదవ్ మాట్లాడుతూ హిందూ సంప్రదాయం భవిష్యత్తు తరాలకు అందించేలా మా ప్రయత్నం ఎప్పటికి ఉంటుందని,ఇలాంటి కార్యక్రమాలు మాలో ఐక్యతను పెంచుతాయని తెలియచేసారు. ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమాలు చేస్తామని ఆయన తెలిపారు. యూత్ అధ్యక్షులు బొల్లు కుమార్ యాదవ్.ప్రధాన కార్యదర్శి బొల్లు ధనుంజయ్. కమిటీ సభ్యులతో పాటు గ్రామ పెద్దలు మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్.ముత్తినేని శ్రీనివాస్. తంగేళ్లపెల్లి మల్లికార్జున చారి. బొల్లు ఉషయ్య. సుభాష్ చంద్రబోస్.కేశబోయిన కుమార్.గుమ్మడివెల్లి వెంకటేశ్వర్లు.జనార్దన్. సోంబాబు. మహేందర్. శ్రీరామ్ నవీన్. పాక అనిల్. వొద్ది రామ్మూర్తి.రామరాజు పాల్గొన్నారు.

# మరిపెడ పట్టణ పద్మశాలి వారి గణేష్ నవరాత్రి ఉత్సవాలు

**- భక్తితో కుంకుమ పూజలో మహిళా మణులు**



**తొలి అక్షరం/మానుకోట,సెప్టెంబర్13:** మానుకోట జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్ ఎదురు బజారు పద్మశాలి గణేష్ ఉత్సవ కమిటీ వారు నిర్వహించిన కుంకుమ పూజలో భక్తితో అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళా మణులు. ఈ సందర్భంగా గణేష్ నవరాత్రి ఉత్సవ కమిటీవారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గణేష్ మహారాజ్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుకుంటున్నామని,అందులో భాగంగానే ఈ రోజు కుంకుమ పూజా కార్యక్రమం నిర్వహిస్తున్నామని,చాలా మంది మహిళలు భక్తితో కుంకుమ పూజలో పాల్గొన్నారని అన్నారు. పూజలో పాల్గొన్నవారికి ఇంకా భక్త మహాశయులకు అందరికీ అమ్మవారి కృపా కటాక్షాలు గణేషుని ఆశీర్వాదాలు ఉండాలని పంటలు మంచిగా పండి,మంచి ఆరోగ్యంతో ప్రజలందరు జీవించేలా విఘ్నాలు తొలగించే విగ్న నాయకుని ఆశిష్యులు ఆ ముక్కోటి దేవతల ఆశీస్సులు భక్తులందరిపై ఉండాలని పూజలో వేడుకున్నామన్నారు. ఈ పూజా కార్యక్రమంలో మరిపెడ పట్టణ మహిళా భక్తులు,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

# బీఆర్‌యస్ మండల నాయకులను ముందస్తు అరెస్టు



**తొలి అక్షరం/పర్వతగిరి,సెప్టెంబర్13:** పర్వతగిరి మండల కేంద్రంలో నిన్న జరిగిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి విషయంపై బిఆర్ యస్ పార్టీ అన్ని నియోజకవర్గాల్లో మండలాల్లో అలెర్ట్ చేసిన సందర్భంగాఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు అరెస్టు చేశారు ఇందులో బీఆర్ యస్ మండల నాయకులు మండల కన్వీనర్ ఎర్రబెల్లి రాజేశ్వరరావు పిఏసిఎస్ చైర్మన్ మనోజ్ గౌడ్ మండల బీఆర్ఎస్ నాయకులు చింతపట్ల సోమేశ్వరరావు లూనావత్ పంతులు యాకయ్య తదితరులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# మండల కేంద్రంలో కామ్రేడ్ సీతారాం ఏచురికి ఘన నివాళి



**తొలి అక్షరం/పర్వతగిరి,సెప్టెంబర్13:** పర్వతగిరి మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ వద్ద సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసిన సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పిస్తూ మౌనం పాటించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మాదాసి యాకూబ్, ఆర్ఎస్పి జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, మాట్లాడుతూ 1974లో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐలో సభ్యుడిగా చేరి భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం సభ్యునిగా పనిచేస్తూ అత్యవసర పరిస్థితుల్లో కొంతకాలం అజ్ఞాతంలోకి పోవడం జరిగింది. దేశంలో అత్యవసర పరిస్థితి ఎత్తివేసిన తర్వాత ఢిల్లీలో జేఎన్యు విద్యార్థి నాయకునిగా సీతారామ్ ఏచూరి మూడుసార్లు ఎన్నికయ్యారు ఆ తర్వాత అంచలంచెలుగా ఎదిగి సీపీఎం ప్రధాన కార్యదర్శి అయ్యారు. పశ్చిమబెంగాల్ రాష్ట్రం నుండి రాజ్యసభ కు ఎన్నిక కావడం జరిగింది. పార్లమెంట్ దృష్టి కి ఎన్నో ప్రజా సమస్యలు తీసుకురావడంతో పాటు వాటిపై ప్రశ్నలు వేయడంలో మంచి గుర్తింపు రాజ్యసభలో ఏచూరి కి ఉన్నది. కామ్రేడ్ సీతారామ్ ఏచూరి గారు నిమోనియాతో దాదాపు 22 రోజులు ఢిల్లీ ఎయిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ నిన్న సాయంత్రం 4 గంటలకు మరణించడం జరిగింది. ఆయన అకాల మరణం సిపిఎం పార్టీకి తీరా లోటు అని తెలిపారు. పార్టీ కార్యకర్తలు కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యాకూబ్, ఆర్ఎస్పి జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి జిల్లా ధర్మయ్య,అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు జిల్లా శ్రీనివాస్, సిపిఎం పార్టీ మండల నాయకులు జిల్లా రమేష్, అంగన్వాడి యూనియన్ జిల్లా నాయకురాలు బొంపల్లి రుక్మిణి, యుటిఎఫ్ జిల్లా నాయకులు బైరి తిరుపతి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బానోతు మోహన్, బానోత్ కాసున, హర్షం యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బాలవికాస ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు




**తొలి అక్షరం/నర్సింహులపేట,సెప్టెంబర్13:** మండలంలోని వంతడుపల గ్రామంలో శుక్రవారం తంతాలపల్లి బాలవికాస కోఆర్డినేటర్ సుకన్య ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. తొర్రూరు లోని మెడికేర్ మల్టీస్పెషల్టి హాస్పిటల్ యాజమాన్యం ఆధ్వర్యంలో జ్వరం బారిన పడిన వారి నుండి రక్తనమూనాలు సేకరించి, పరీక్షించి పంపిణీ చేశారు. హాస్పటల్ డా.నరేష్, కిరణ్, సంధీప్, రహకృష్ణ, చరణ్, అఖిలా, అజయ్, ఆప్టికల్ ఆశాయోర్కర్, విజయ, పంచాయతీ కార్యదర్శి వెంకన్న, జె. వెంకన్న, జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# గణనాధుడికి ప్రత్యేక పూజలు చేసిన జాటోత్ స్వరూప అనిల్ నాయక్ దంపతులు

**తొలి అక్షరం/డెస్క్,సెప్టెంబర్13:** సర్వజనులు అష్టైశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని ఆ విఘ్నేశ్వరుడిని.జాటోత్ స్వరూప అనిల్ నాయక్ పూజించారు. నెక్కొండ మండల టీకే తండ గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన గణనాధుడిని ఆయన శుక్రవారం దర్శించుకున్నారు. అనంతరం పూజా కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్ నాయక్ మాట్లాడుతూ..భారతీయ పండుగలు ప్రకృతిని పూజించేవని, మట్టి వినాయకులనే పూజించాలని కోరారు. పర్యావరణాన్ని, ప్రకృతిని కాపాడుదామన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులకు, ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. వినాయక మండపాలు ఆధ్యాత్మిక బాటలోనే



నిర్వహించాలని కోరారు. చెరువులను,చెట్లను,ప్రకృతిని పరిరక్షిస్తూ..పండుగలను నిర్వహించుకుందామని పిలుపునిచ్చారు. వినాయకుడి అనుగ్రహం విద్యార్థులపై ఉండాలని, విద్యార్థులు ఉత్తీర్ణులు కావాలని.. ఉత్తీర్ణులయిన వారికి ఉద్యోగాలు లభించాలని, వ్యాపార రంగాల్లో అందరికీ మంచి జరగాలని, మరీ ముఖ్యంగా రైతులకు మంచి పంటలు, గిట్టుబాటు ధరలు లభించాలని ప్రార్థించారు. ప్రజలందరికీ శుభం జరగాలని ఆ భగవంతుడిని వేడుకున్నారు.

# యుద్ధ ప్రాతిపదికన చెరువుల మరమ్మతులు



**- ఇటీవల కురిసిన అకాల వర్షానికి దెబ్బతిన్న చెరువు కరకట్టాలకు మరమ్మతులు**

**- నీటిపారుదల శాఖ ఎస్ ఈ ఆర్.సుధీర్**

**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,సెప్టెంబర్13:** ఇటీవల కురిసిన వర్షాలకు తొర్రూర్ మండలంలోని వెలికట్ట గ్రామ ఊర చెరువు కరకట్ట బలహీనంగా ఉండి ప్రమాదకరంగా మారడంతో ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. చేపట్టిన పనులను ఆ శాఖ ఉన్నతాధికారులు శుక్రవారం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్‌ల ఆదేశాల మేరకు మండలంలోని వెలికట్ట, మాటేడు, హరిపిరాల చెరువుల కరకట్టల తాత్కాలిక మరమ్మతులు చేపట్టినట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. ఎస్ ఈ ఆర్. సుధీర్ మాట్లాడుతూ... చెరువు కరకట్ట బలంగా ఉంటే భూగర్భ జలాల వృద్ధి జరుగుతుందని తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాల వల్ల చెరువుల కరకట్టలు బలహీనంగా మారితే వాటికి తాత్కాలిక మరమ్మతులు చేపట్టామని తెలిపారు. తొర్రూరు మండలంలోని వెలికట్ట, హరిపిరాల, మాటేడు గ్రామాల్లోని చెరువుల్లో తాత్కాలిక మరమ్మతులు చేపట్టినట్లు తెలిపారు.చెరువు కట్టలు తెగితే విలువైన నీరు వాగులు, వంకల పాలవుతుందని తెలిపారు.చెరువు కట్టలను శాస్త్రీయంగా బలోపేతం చేస్తామని, చెరువులు అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపడతామని తెలిపారు. ఇటీవల కురిసిన వర్షానికి చెరువులు నిండుకుండను తలపిస్తున్నాయని, చెరువులు మత్తడి దూకుతూనే ఉన్నా.. ఎక్కడా కరకట్టకు ఇబ్బంది కలుగలేదన్నారు. దీంతో ఆయకట్టు రైతులు ఆనందంతో వ్యవసాయం చేసుకుంటూ దండిగా వరి ధాన్యాన్ని పండిస్తున్నా రన్నారు. మండలంలోని చెరువు కరకట్టల బలోపేతం కోసం శాశ్వత పనుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ ఈ ఆర్ రమేష్ బాబు, డీ ఈ సునీల్ కుమార్, ఏ ఈ శ్రీనివాస రావు, కాంగ్రెస్ ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు దీకొండ శ్రీనివాస్, పార్టీ నాయకులు కొమ్ము సోమన్న, కొమ్ము ప్రభాకర్, లష్కర్ వెంకన్న, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ పై వెళ్తున్న ఉపాధ్యాయులు బానోత్ బీమాకి ఘనసన్మానం



**తొలి అక్షరం/పెద్దవంగర,సెప్టెంబర్13:** మండల కేంద్రంలోని బిసి తండ ప్రాథమిక పాఠశాలలో 14 సంవత్సరాలు విద్యా బోధించి బదిలీపై వెళ్తున్న బానోత్ బీమా కు తోటి ఉపాధ్యాయులు పిల్లలు గణ సన్మానం చేసారు అనంతరం బీమా మాట్లాడుతూ ఒకే ఒక్క పాఠశాల లొ 14 సంవత్సరాలనుండి తండాలో ఒకే చోట గిరిజన విద్యార్థుల కు విద్య బోదించడం నేను అదృష్టవంతుడు అనుకుంటున్నాను అన్నారు చిన్నపిల్లలు సైతం నాకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి నన్ను ఆశీర్వదిస్తూ సన్మానం చేయడం నాకు ఎంత ఆనందం అయిందన్నారు ఇలాంటి చిన్న చిన్న బుడి బుడి ఓనమాలు నేర్చుకున్న పిల్లలు దిన దిన అభివృద్ధి చెందాలని నేటి పౌరులే రేపటి విద్యార్థులు కావాలని ఎన్నో ఉన్నతమైన చదువులు చదువుకోవాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలొ తోటి ఉపాధ్యాయులు దయాకర్. విజయ్ కుమార్. టీచర్ సునీత.మాజీ సర్పంచ్ దేవేందర్ ఎం పి ఎస్ ఎస్ చైర్మన్ ధరవత్ విజయ.బాలు నాయక్ తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ గణపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కుంకుమ పూజ

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),సెప్టెంబర్13:**స్వర్ణ గణపతి యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో 15వ వార్షికోత్సవ గణపతి నవరాత్రి ఉత్సవాలు భాగంగా శుక్రవారం ఉదయం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా బి. ఆర్. ఎస్ యువజన నాయకులు చాకిలేల మని రాజ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కుంకుమ పూజ తో పాటు ప్రతిరోజు నిత్య అన్నదానం మరియు హొమం ప్రతిరోజు లలిత శాస్త్ర నామ పారాయణం, గరక పూజ గోపూజ శాకాంబరి ఇలా ప్రతిరోజు ఒక్కో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు కిన్నెర సతీష్ తూర్పటి జీవన్ మరోజు నరేష్ ముత్తినేని మని కుమార్ దాస సాయితేజ కిన్నెర శ్రీనివాస్ కేతిరెడ్డి ఉపేందర్ రెడ్డి నాళ్ల పూర్ణ చందర్ సిరికొండ గణేష్ మద్దా ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.





## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

**- బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ సోమేశ్వరరావు**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ), సెప్టెంబర్13:** నిన్న జరిగిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటి దాడిని కండిస్తూ మాజీ మంత్రి ,ఎమ్మెల్యే హరీష్ రావు పిలుపు మేరకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాలతో హైదరాబాద్ తరలి వెల్లుతారనే సమాచారంతో తొర్రూరు మండలంలో బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, బిందు శ్రీనివాసు కుర్ర శ్రీనివాసు ఎన్నమనేని శ్రీనివాసరావు, జై సింగ్ తూర్పాటి రవి పేర్ల జంపా కిన్నెర ముఖేష్ లను ముందస్తు అర్ధరాత్రి అరెస్టు చేసిన తొర్రూరు పోలీసులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని అతికొద్ది సమయంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని బ్రష్టు పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## వినాయక పూజ కార్యక్రమంలో హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి



**తొలి అక్షర/తొర్రూర్ రూరల్, సెప్టెంబర్13:** తొర్రూర్ మండలం చెర్లపాలెం గ్రామంలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ముదిరాజ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా పాల్గొన్ని, విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ...భగవంతుని దయవల్ల నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, రైతులందరికీ పంటలు బాగా పండి, ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మహిళ నాయకులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న సెన్సేషణల్ గ్రూపు సంస్థ

**- వరద భాధిత విద్యార్దులకు నోట్ బుక్స్ పంపిణీ**

**తొలి అక్షరం/మానుకోట,సెప్టెంబర్13:** మానుకోట జిల్లా మరిపెడ మండలంలోని ఎల్లంపేట



గ్రామంలో ఈమధ్య వచ్చిన అకాల వర్షాలతో ఎల్లంపేట పాఠశాలలో వరదలు వచ్చి విద్యార్థినీ విద్యార్థుల బుక్సులు - నోట్ బుక్కులు వరదలో తడిసి ముద్ద కావడంతో విషయం తెలుసుకున్న సెన్సేషనల్ గ్రూప్ సంస్థ యాజమాన్యం సత్తిష్ కుమార్ దంపతులు వరద భాధిత విద్యార్థులకు సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు శుక్రవారం నోట్ బుక్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కంపెనీ యాజమాన్యం మాట్లాడుతూ వరదల్లో నష్టపోయిన వారికి మా వంతు సహాయంగా సహకరిస్తున్నామని ముందు ముందు కూడా సహకరిస్తామని అలాగే ఖమ్మంలో కూడా వరద బాధితులకు సహకారం అందించామని అన్నారు.అలాగే మా సంస్త తరుపున స్వచ్ఛందంగా చాలా గ్రామాల్లో మందిరాలు కట్టించామని,చాల మంది పేదలకు సహాకారం అందించామని అన్నారు. సెన్సేషనల్ గ్రూప్ సంస్థ భూపాల్ రెడ్డి,కృష్ణ,వి. రమేష్,వి. సుధాకర్, ఎస్కే.రఫీ, ఎన్.రవి,ఆర్. రాజేష్,పాఠశాల హెడ్ మాస్టర్ భాస్కర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వినాయకుని విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమం

**- అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్**



**తొలి అక్షరం/నర్సింహులపేట,సెప్టెంబర్13:** గణపతి నవరాత్రి ఉత్సవ మండపాల దగ్గర గణపతి భక్తులు భక్తి శ్రద్ధలతో రుచి కర వంటలు చేసి,గణ నాధుడికి సమర్పిస్తుంటారు.దానిలో భాగంగా మండల కేంద్రంలో చౌరస్తా శ్రీ విఙ్ణేశ్వర భక్తబృందం ఆధ్వర్యంలో దాత గూగుల్ రాజ్ కుమార్ అనూష దంపతులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుకాంగ్రెస్ మండల అధ్యక్షులు రమేష్.మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు దసురు నాయక్. శుక్రవారం అన్నదానకార్యక్రమం నిర్వహించారు భక్త బృందం మహిళలు స్వచ్ఛందంగా భక్తులకు మహా అన్న ప్రసన్నం చేశారు.ఈ గణపతి దగ్గర ప్రతీ సంవత్సరం 1000 మందికి సరిపడా భోజనం తయారు చేస్తారు.ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు బత్తుల రమేష్ మాట్లాడుతూ హిందూ సంప్రదాయం భవిష్యత్తు తరాలకు అందించేలా మా ప్రయత్నం ఎప్పటికి ఉంటుందని,ఇలాంటి కార్యక్రమాలు మాలో ఐక్యతను పెంచుతాయని తెలియచేసారు. ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమాలు మూడుసార్లు ఈ ప్రోగ్రాం చేస్తామని ఆయన తెలిపారు కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు మండల ప్రధాన కార్యదర్శి ఏరా నాగి రమేష్. దాస్ రోజు రాజ్ కుమార్.వెన్నం రవీందర్ రెడ్డి. గ్రామ పార్టీ అధ్యక్షులు కరుదుల రామకృష్ణ. రేఖ అనిల్. దేవిలాల్.అల్వాల శ్రీనివాస్. చల్ల మధు. దోమల యాదగిరి. సిర్ర సతీష్. శ్రీకాంత్. గౌని యాదగిరి. కాసా యాకయ్య. దూరు యాకన్న. మంచాల వేణు. ఎండి నహీం భాష. కే జగదీశ్వర్. కే రమేష్. కల్లెడ అభినయ్ మధు. మొగల గాని యాదగిరి. శ్రీను. సిహెచ్ విక్రమ్. కే కిరణ్. పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన రామప్ప విద్యార్థులు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),సెప్టెంబర్13:** హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో బేస్ బాల్ ఈవెంట్ లో ఈ నెల 11వ తేదీన జరిగిన పోటీలలో అత్యుత్తమ ప్రతభను కనబరిచి ఈ నెల 14 న నిర్మల్ జిల్లాలో లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఇంటర్ మొదటి సంవత్సరానికి చెందిన సామ్యూల్, రాహుల్, శ్రీజ, శ్రీవల్లి లు ఎంపిక అయ్యారని రామప్ప జూనియర్ కళాశాల డైరెక్టర్ ఒక ప్రకటన లో తెలిపారు. డైరక్టర్ ఐలి కర్ణాకర్ మాట్లాడుతూ కేవలం విద్య లో నే కాకుండా క్రీడా రంగం లో కుడా రాణించాలని, అందుకు మా కళాశాల ఎప్పుడూ ప్రోత్సహం ఇస్తుందని, విద్యార్థులను అభినందించారు. కార్యక్రమం లో కళాశాల ఫిజికల్ కోచ్ కమల్,వినోద్,పూర్ణచందర్,ఏవో సతీష్ కుమార్లు పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలియచేసారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీకి ఎంపికైన గీతాంజలి డి.జి స్కూల్ విద్యార్థి శ్వేత

**- వ్యాయామ ఉపాధ్యాయులకు,విద్యార్థినికి శుభాకాంక్షలు తెలిపిన ప్రిన్సిపాల్ ప్రవీణ్**

**తొలి అక్షరం/నర్సంపేట,సెప్టెంబర్13:** హన్మకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో మంగళవారం జిల్లాస్థాయి అథ్లెటెక్స్ పోటీలు జరిగాయి.అండర్ 8, 10, 12, 14, 16, 18, 20 సంవత్సరాల బాలబాలికల విభాగాల్లో నిరహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ లో గీతాంజలి డిజి స్కూల్ విద్యారులు అండర్ 14 విభాగంలో బి.శ్వేత 100 మీటర్ల పరుగు పందెంలో ప్రథమస్థానం మరియు జావలిన్ త్రోలో ప్రథమస్థానం,లాంగ్ జంప్ లో మూడవ స్థానం కైవసం చేసుకొని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయింది.ఈ పోటీలల్లో సుమారు 700 మంది కీడాకారులు పాల్గొన్నారని అసోసియేషన్ కార్యదర్శి యుగేందర్ రెడ్డి తెలిపారు.అత్యంత ప్రతిభ కనబరిచిన 8వ తరగతి విద్యార్థి బి.శ్వేతను అండర్ 14 రన్నింగ్, లాంగ్ జంప్,జావెలింగ్ త్రో విభాగంలో ఈ నెల 19,20 తేదీల్లో హైదరాబాద్ లో నిర్వహించే నేషనల్ సౌత్ జోన్ పోటీలకు మన వరంగల్ జిల్లా తరపున పాల్గొనబోతుందని తెలంగాణ స్టేట్ సెక్రటరీ గారు తెలిపారు. గీతాంజలి విద్యాసంస్థల చెర్మన్ శ్రీ వేములపల్లి సుబ్బారావు రాష్ట్ర స్థాయి పోటీకి ఎంపికైన బి.శ్వేతకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాల్సిందిగా వ్యాయామ ఉపాధ్యాయులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కొత్తపల్లి ప్రవీణ్ పాల్గొని తల్లిదండ్రుల ఆశ యం నెరవేరేలా శ్వేత నేషనల్ సౌత్ జోన్ పోటీలో కూడావిజయం సాధించాలని ఆకాంక్షిస్తూ విద్యార్థిని అభినందించారు, పి.ఇ.టి వంగల వసుంధర, అజయ్,వెంకన్న,దినేష్ సీనియర్ఉపాధ్యాయులు రాజేందర్,రాజు,గణేష్, మహేష్,చారి, సంతోష్,బి.ఎన్.ఆర్.నార్త్ఇండియాఉపాధ్యాయులందరూ పాల్గొని ఆల్ ది బెస్ట్ తెలిపారు.

